నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
04 సెప్టెంబర్ 2025

చెన్నాపురం చెరువులో చిట్టి వినాయకుల నిమజ్జన సమస్యలు

గుర్రపు డెక్కలను తొలగించని అధికారులు

చీకటిలో చెరువు పరిసర ప్రాంతాలు

జవహర్‌నగర్ సెప్టెంబర్ 3, (నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిన్న వినాయకుల నిమజ్జనాలకు స్థానిక చెన్నాపురం చెరువులో గుర్రపుడెక్కలు పేరుకుపోవడం వలన నిమజ్జన సమస్యలు వెంటాడుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం చెరువు బాలాజీ నగర్ ,అంబేద్కర్ నగర్, తదితర కాలనీలకు దగ్గరగా ఉండటం వలన విగ్రహ నిమజ్జనాల కోసం వచ్చే భక్తులకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. చెన్నాపురం చెరువు ప్రస్తుతం పూర్తిగా గుర్రపు డెక్కలతో నిండిపోవడం వలన నిమజ్జనం చేయడం కష్టంగా మారింది. మూలిగే నక్క మీద తాడిపండు పడ్డచందంగా అసలే గుర్రపుడెక్కలతో సమస్యలు కొట్టుమిట్టాడుతుండగా వాటికి తోడు లైటింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల భక్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భక్తులు విగ్రహాలను నీటిలో పూర్తిగా ముంచలేక బొడ్డుని వదలి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. అదేవిధంగా రాత్రిపూట వీధిలైట్లు వెలగకపోవడంతో చిమ్మ చీకట్లోనే నిమజ్జనం చేయడం మరింత ప్రమాదకరంగా మారింది. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి గుర్రపుడెక్కలను తొలగించి లైట్లు ఏర్పాటు చేయాలని భక్తులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బీసీలకు 42/రిజర్వేషన్‌పై సీఎంకు కృతజ్ఞతలు

అల్వాల్, సెప్టెంబర్ 3 (నినాదం): మొదటిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తు అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి ఏకగ్రీవ తీర్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి ప్రజలందరి తరపున మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ను గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, టి.పి.పి. సి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం, నాయకులు లక్ష్మీ కాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్,చంద్ర శేఖర్,రమణ రెడ్డి పాల్గొన్నారు.

మహేంద్ర యూనివర్సిటీ వీసీని వెంటనే అరెస్ట్ చేయాలి

దుండిగల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఏబీవీపీ

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దూలపల్లి చౌరస్తావద్ద ఉన్న మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ను వెంటనే అరెస్టు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్‌పల్లి విభాగ్, మేడ్చల్ జిల్లా,దుందిగల్ శాఖ అధ్వర్యంలో దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ మహీంద్ర యూనివర్సిటీలో ఇటీవల 6 మంది విద్యార్థులు మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) వాడినట్లు పరీక్షల్లో బయటపడింది.ఇది అత్యంత దురదృష్టకరమైన విషయం. ఈ తీవ్రమైన సమస్యపై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, యాజమాన్యం ఎలాంటి బాధ్యత వహించకపోవడం, జాగ్రత్తలు తీసుకోకపోవడం విచారకరం. యూనివర్సిటీ పరిపాలన నిర్లక్ష్యం, భద్రతా లోపాల కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు కూడా వీసీ ఈ విషయంపై స్పందించలేదు. ఈ అంశంపై పూర్తి స్థాయి పోలీసు దర్యాప్తు జరపాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైస్ ఛాన్సలర్‌ను అరెస్ట చేయాలని పోలీసులకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శులు సుమంత్, పార్థసారథి కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైలంలో భక్తి శ్రద్ధలతో చేవెళ్ల వడ్డెర యూత్ అసోసియేషన్ గణపతి నిమజ్జనం

చేవెళ్ళ సెప్టెంబర్ 03(నినాదం): చేవెళ్ల మల్లికార్జున కాలనీ వడ్డెర యూత్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాన్ని బుధవారం శ్రీశైలంలో భక్తి శ్రద్ధల మధ్య నిమజ్జనం చేశారు. లడ్డు వేలంలో వడ్డే లింగం గారు రూ.22వేలకు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. తదనంతరం శ్రీశైలం దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో వడ్డే లింగం, జంగయ్య, రామచంద్రయ్య, రాజు, మల్లేష్, రవి, రామకృష్ణ, కుమార్, యాదయ్య, సాయిరాం, నవీన్, తన్విష్, చందు తదితరులు పాల్గొన్నారు.

కారు అదుపుతప్పి యువకుడు మృతి

చేవెళ్ళ సెప్టెంబర్ 03(నినాదం): కారు అదుపుతప్పి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని మారుతీనగర్ కాలనీకి చెందిన గుడిపల్లి నితీష్ రెడ్డి (23) మంగళవారం రాత్రి వినాయక అసోసియేషన్ వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అర్ధరాత్రి 12.15 గంటల సమయంలో నితీష్ రెడ్డి తన కారులో పొలం వద్ద మోటార్ ఆఫ్ చేయడానికి వెళ్లాడు. అయితే తిరిగి ఇంటికి రాలేదు. బుధవారం ఉదయం సుమారు 6.30 గంటలకు గ్రామస్తుడు కనకమామిడి మల్లారెడ్డి తన పొలం వెళ్తుండగా, పెద్దవాగు దగ్గర కారు బోల్తా పడి కనిపించింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని నితీష్ రెడ్డిని బయటకు తీసి చూడగా తలకు తీవ్ర గాయం తో అప్పటికే మృతిచెందినట్టు గుర్తించారు. వర్షం కారణంగా మట్టి రోడ్డు జారి కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతోనే ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆదర్శ సమాజానికి ఉపాధ్యాయులు నిర్దేశకులు

పిల్లల భవిష్యత్తులో తల్లిదండ్రులదే కీలకపాత్ర

ఐదున్నర లక్షల ఆర్థిక ప్రోత్సాహం ఇచ్చిన అమృతా రామానుజరావు ట్రస్ట్

కోదాడ, సెప్టెంబర్ 3(నినాదం): ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రతిభగల విద్యార్థులకు అమృత రామానుజరావు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండపల్లి శేషు ప్రసాద్. ఆయన సోదరులు ఐదున్నర లక్షల ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వటం. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు... బుధవారం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . ఆర్థికలేమితో ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థుల చదువులకు ఈ ట్రస్ట్ స్ఫూర్తిని ఇస్తుందన్నారు.... కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.... ఈ సందర్భంగా ఆయన పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను తమ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఉపేందర్. రెనిన్ మార్టిన్ డిక్షనరీ ఇచ్చి ప్రోత్సహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. ఆదర్శ సమాజానికి ఉపాధ్యాయులే నిర్దేశకులని. తరగతి గదిలో బోధించే అంశాలతోనే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని. వారు నిబద్ధతతో బోధిస్తేనే ఇది సాధ్యమవు తుందన్నారు... ఇటీవల కాలంలో విద్యార్థుల ప్రవర్తనలు చూస్తుంటే ఆందోళన కలిగిస్తుందని ఉపాధ్యాయులు మందలించే పరిస్థితి కూడా లేదని ఏచిన్న సంఘటన జరిగినా తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై దాడులు జరుగుతున్న విషయాన్ని ఆయన స్పష్టీకరించారు.. తల్లిదండ్రులు తమ హోదా కోసం పిల్లలకు ఏం అడిగినా సౌకర్యాలు కల్పిస్తున్నారని దీంతో విద్యార్థులు పక్కదారి పడుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.. పిల్లల భవిష్యత్తులో తల్లిదండ్రులదే కీలకపాత్ర అని.. విద్యాసంస్థలలో తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు.... తమ పిల్లలు చెడు వ్యసనాలకు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు... విశ్రాంత తెలుగు అధ్యాపకులు కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సాయం చేయడం హర్షనీయమని ఆంగ్ల భాష అధ్యాపకులు స్వర్గీయ కొండపల్లి రామానుజరావుకు చదువుకునేవారంటే అభిమానమని ఆయన పేరుపై ట్రస్ట్ ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు.. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు కొండపల్లి శేషు ప్రసాద్ మాట్లాడుతూ 2011 నుండి ఇప్పటివరకు ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించామని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు.. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు అక్కిరాజు యశ్వంత్ మంత్రి ప్రగడ శ్రీధర్ రావు మాధవి లత.. కొండపల్లి శ్రీరామ్ వేముల వెంకటేశ్వర్లు. కోలా వెంకటేశ్వర్లు. శర్మ పాల్గొన్నారు.

కాలేశ్వరం కట్టడంలో అవినీతి రుజువు చేయలేకనే సిబిఐకి అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం

• నిరసనలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

కొడంగల్, సెప్టెంబర్,03(నినాదం): బిఆర్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రంచంలోనే అతిపెద్ద కట్టడం కాలేశ్వరం పై అవినీతి జరిగిందని,అవినీతిని వెలికితీస్తామని, జైల్లో పెడతామని ఇన్ని ఆరోపించిన నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కాలేశ్వరం పై అవినీతిని వెలికితీయలేక,కేసు ను సిబిఐకి అప్పగించడం రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు. బొంరాస్ పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన నిసరన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయడంలో విఫలమైన ముఖ్యమంత్రి కేసుల పేరిట కాలయాపన చేస్తూ, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతన్నలు యూరియా వెతుకులాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతల ఘోస వినడం లేదన్నారు.సన్నవడ్లకు 500రూపాయల బోనస్ అందిస్తామన్న రాష్ట్ర సర్కార్ సన్నవడ్లకు బోనస్ అందివ్వడం లేదని, ఆరోపించారు. స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, ఆరుగ్యారంటీల అమలులో విఫలమవడంతో ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి లేకపోవడంతో కోర్టు ల పేరిట, కేసుల పేరిట ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇలా చేయడం సరికాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించి, పల్లెల అభివృద్ధి కి సహకరించాలని ఎద్దేవా చేశారు.కేసీఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రం మొత్తం అగ్గిగుండం అవుతుందనీ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, నాయకులు మహేందర్ రెడ్డి, శేరినారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గుండుగారి తిరుపతయ్య, నర్సిములు, అంజిలయ్య, బాల్ రెడ్డి, వడ్ల రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

60 వేల జరిమానా విధించిన మేడ్చల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు

జవహర్ నగర్ సెప్టెంబర్ 3 (నినాదం): మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించే తూర్పార్గులపై కోర్టు తగిన శిక్ష వేసింది ఓ నిందితుడికి మేడ్చల్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జీవిత కాలపు శిక్ష రూ 60000 జరిమానా విధించింది ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడ లో 2021 లో చోటుచేసుకుంది ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం దమ్మాయిగూడ కు చెందిన మాడపాటి శ్రావణ్ కుమార్ కూతురు నాలుగు సంవత్సరాలు దుకాణానికి వెళుతుండగా మార్గమధ్యలో గుర్తుతెలియని వ్యక్తి అపాహరించాడని 2021 వ సంవత్సరంలో జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు కేసును అప్పటి కుషాయిగూడ ఏసీపీ శివకుమార్ పర్యవేక్షణలో విచారణ చేపట్టగా కీసర మండల పరిధి బండ్లగూడలోని అహ్మద్ కూడా కు చెందిన అభిరాం దాస్ అలియాస్ అభి 35 గా గుర్తించి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు మరో ఘటనలో..... జులై 9 2021 న దమ్మాయిగూడ కు చెందిన సాపారపు స్వప్న చిన్న కూతురు తొమ్మిది సంవత్సరాలు దుకాణంలో ఉండగా గుర్తుతెలియని వ్యక్తి సిగరెట్ కావాలని అడగ్గా ఇచ్చింది ఈ క్రమంలో చిన్నారిని బయటకు రావాలని కోరగా వచ్చిన ఆమెపై అసభ్యంగా ప్రవర్తించబోవుగా చిన్నారి అరవడంతో అక్కడ నుంచి తప్పించుకున్నాడు. రెండు కేసుల్లోనూ నిందితుడు అభయ్ గా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఏడు సంవత్సరాల శిక్షను కోటి విధించింది పూర్వపరాలు విన్న కోర్టు తాజాగా నిందితుడికి జీవిత కాలపు శిక్ష 60 వేల జరిమానా మరో కేసులో ఏడు సంవత్సరాల శిక్షణ విధించింది నిందితుడికి శిక్ష పడేలా చర్యలు చేపట్టిన జవహర్ నగర్ పోలీసులను ఎసిపి శివకుమార్ సి పి సుధీర్ బాబు అభినందించారు చిన్నారులపై వెకిలి చేష్టలు చేసే వారిపై చట్టం ఊరుకోదని తగిన గుణపాఠం చెప్పిందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు పత్తి ఉత్పత్తిదారులకు వినాశకరం

• తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్‌కుమార్

కొడంగల్, సెప్టెంబర్,03(నినాదం)

కేంద్ర ప్రభుత్వ విధానాలు పత్తి ఉత్పత్తిదారుల జీవనోపాధికి వినాశకరంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు, కోడంగల్ లోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ దీపక్ శ్యామ్సన్ కు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని, 50 శాతం వరకు దిగుమతి సుంకాన్ని తిరిగి విధించాలన్నారు, ఎం ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన ఖర్చు సూత్రాన్ని ఉపయోగించి సేకరణకు చట్టపరమైన హామీతో లెక్కించిన క్వింటాలుకు 10,075 జీతభత్యాల మద్దతు ధరణి ప్రకటించాలన్నారు, రైతులకు అనుకూలంగా పనిచేసేలా చూడటానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క తక్షణ పునర్నిర్మాణం చేసి తక్షణ చెల్లింపుతో తగిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు, రైతుల ఆత్మహత్యల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ప్రత్యేకమైన సహాయ ప్యాకేజీని ప్రారంభించడం 25 లక్షల రూపాయల పరిహారం, పిల్లలకు పూర్తి విద్య సహాయం, జీవనోపాధి మద్దతు చేయాలన్నారు, రైతుల పంటలు దెబ్బతినడంతో, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు ఆత్మహత్యల నివారణ కోసం పంట రుణాలు, వ్యవసాయ పరికరాలు, యంత్ర రుణాలు ఇవ్వాలన్నారు, రైతులపై ఉన్న అన్ని బకాయి రుణభారాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు, ఎన్ఆర్ఈజీఎస్ కు తగిన నిధులు అందించి వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలను కాపాడాలన్నారు, ఉపాధిహామీ కూలీలకు 200 రోజుల పని 600 వేతనంగా చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబ్యానాయక్, శంకర్ నాయక్ , లోక్య నాయక్, మోహన్ నాయక్, జైపాల్, శివకుమార్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయం

• పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ బి బ్లాక్, రాజరాజేశ్వరి నగర్, ఓయూ కాలనీ, కొల్లా లక్ష్మరియా విల్లాస్ నుండి హ్యుందాయ్ షో రూమ్ వరకు రూ. 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు అలాగే బీటీ రోడ్ల నిర్మాణం పనులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాంపల్లి చెరువు గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

అదనపు కలెక్టర్ రాధికా గుప్త

కీసర, సెప్టెంబర్ 3, (నినాదం) : మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ రాధికా గుప్త రాంపల్లి చెరువు వద్ద గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా వచ్చే మూడు రోజుల్లో భారీ సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనుండటంతో, నిమజ్జన ఏర్పాట్లను వారు సమీక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఆర్ ఓ బి. నాగేశ్వర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ టి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాట్లను పరిశీలించి, నిమజ్జన కార్యక్రమం సజావుగా, సురక్షితంగా జరిగేలా సంబంధిత విభాగాలకు సూచనలు ఇచ్చారు. ప్రజల సౌకర్యం, రహదారి రవాణా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

రాంపల్లి సుచిత్ర కాలనీలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

కీసర, ఆగస్టు 03, (నినాదం): కీసర మండలం, నాగారం మున్సిపల్, రాంపల్లి సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో గణేష్ చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, సాయి కిరణ్ గౌడ్ ఏఈ వాటర్ డిపార్ట్మెంట్, అఖిలేష్ రెడ్డి కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ నాగారం మున్సిపాలిటీ, నటరాజ్ బిజెపి ప్రెసిడెంట్ నాగారం మున్సిపాలిటీ, సంతోష్ కుమార్ డిఈ నాగారం మున్సిపాలిటీ గణేష్ మండపాన్ని దర్శించుకున్నారు. వారికి సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్, కాలనీవాసులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల పోటీల్లో గెలుపే లక్ష్యం కావాలి

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి సమక్షంలో భారీ చేరికలు

చేవెళ్ల సెప్టెంబర్ 03 (నినాదం): స్థానిక సంస్థల ఎలక్షన్‌లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.బుధవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల గ్రామ మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలతా దర్శన్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయాలని సబితా రెడ్డి పిలుపునిచ్చారు. చేరిన వారిలో శేరి శ్రీనివాస్, కావలి శ్రీశైలం, ఊరడి వెంకటేష్, యంజాల రవి, గౌండ్ల శ్రీను, బండ్లకాడి శ్రీనివాస్, ఎర్రవల్లి ప్రవీణ్, జొన్నాడ సామయ్య, యంజాల సుధాకర్, ఎండీ ఆఫిజ్, అనిల్, గుండాల వెంకటయ్య, అంతారం నర్సింలు, మహిళలు ఉన్నారు. కార్యక్రమంలో పట్లోళ్ల కృష్ణారెడ్డి, వంగ శ్రీధర్ రెడ్డి, గోనె కరుణాకర్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి మాధవరెడ్డి శేరి రాజు, ఎండీ ఆరిఫ్, బ్యాగరి శివకుమార్, సూర్యాపేట మహేందర్, కావలి రమేష్, ఎర్రవల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
4 సెప్టెంబర్ 2025

జమ్మికుంటలో ఆగనున్న దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

బండి సంజయ్ విజప్తి మేరకు రైలును ఆపేందుకు రైల్వేశాఖ నిర్ణయం
రైల్వే శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన బండి సంజయ్
బండి సంజయ్ కుకృతజ్ఞతలు తెలిపిన జమ్మికుంట వాసులు

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త. ఈ నియోజకవర్గ ప్రజలకు మరో మూడు రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ (ట్రైన్ నెంబర్ 12722), సికింద్రాబాద్ నుండి రాయపూర్ వరకు (రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్లు ఇకపై జమ్మికుంటలో ఆగనున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాము ద్దీన్ బయలుదేరే రైలు అర్ధరాత్రి 1.34 నిమిషాలకు జమ్మికుంటకు చేరుకుంటుంది. ఒకనిమిషం తరువాత జమ్మికుంట నుండి బయలు దేరుతుంది. తిరిగి హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలురాత్రి 11.19గంటలకు జమ్మికుం టలో ఆగుతుంది. ఒక నిమిషం తరు వాత తిరిగి హైదరాబాద్ బయలుదేరు తుంది. అట్లాగే సికింద్రాబాద్‌నుండి రాయపూర్‌వెళ్లే రైలురాత్రి 1.04 నిమిషా లకు జమ్మికుంటలో ఆగుతుంది. ఒక నిమిషం తరువాత రాయపూర్ బయలు దేరుతుంది. ఈ 3రైళ్లు ఏ రోజు నుండి జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండ్రోజుల్లో దక్షిణ మధ్య రైల్వేశాఖ నోటిఫికేషన్ జారీ చేయనుంది. జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్ప్రెస్ రాయపూర్ ఎక్స్ప్రెస్‌లో ఆపడానికి కృషిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు జమ్మికుంట పట్టణ ప్రజలు వ్యాపారస్తులు బిజెపి నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

మిలాద్ ఉన్ నబీ పండుగకు మాజీ మంత్రికి ఆహ్వానం

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం): ఈ నెల 5 న శుక్రవారం మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వనపర్తి లోని తన నివాసంలో ముస్లిం మత పెద్దలు, యువకులు కలిశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి శాలువాతో సత్కరించారు. మిలాద్ ఉన్ నబి పండగకు రావాలని ఆయనను ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పలస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, పరంజ్యోతి, కంచ రవి, బండారి కృష్ణ, నీల స్వామి, మాధవరెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి,కాగితాల గిరి,శేఖర్, నరేష్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, డ్యానియల్ అస్లాం, అక్రమ్, ఆరిఫ్, ఏకే.పాషా, ఇమ్రాన్, నాయుమ్, ఇమ్రాన్, గ్రీన్ యాడ్స్ యూసఫ్, శ్రీనివాస్ రెడ్డి,మధు, షాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రులు...

కోదాడ, సెప్టెంబర్ 3(నినాదం): కోదాడ పట్టణంలోని కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు, బొల్లం మల్లయ్యయాదవ్‌లు అన్నదాన కార్యక్రమాన్ని వేరువేరుగా తమ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అన్నదానం సందర్భంగా కమిటీ సభ్యులు స్వామివారి లడ్డూను వేలంపాట వేశారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ,మధుసూదన్, మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, గట్ల కోటేశ్వర రావు,అసోసియేషన్అధ్యక్షులు అర్వపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారి సముద్రాల బద్రిష్, బొడ్ల నాగేశ్వరరావు, ఆగిర్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో జన్మదిన వేడుకలు

చింతపల్లి,(నినాదం) మండల కేంద్రంలోని సాయిబాబానగర్‌లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో చిన్నారి నేహంసి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పుల్కురం శివ, కల్పనల కూతురైన నేహంసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు గోవిందు అంజలి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం

చింతపల్లి, సెప్టెంబర్ 3(నినాదం) మండల కేంద్రంలోని వర్తక సంఘం, సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వినా యక విగ్రహ మండపం వద్ద బుధవారం గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికిచెందిన పందుగుల చంద్రకాంత్,నిషిత దంపతులు, కొమిరిశెట్టి వినోద్, స్వాతి దంపతులు, మట్ట అంజన్‌గౌడ్, జానకి దంపతులు, జిల్లా నరసింహ, పద్మ దంపతులు, వేద పండితులు ఆదిత్యుని మురళీ శర్మ, ఆదిత్యుని సత్యనారాయణ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలోకొమిరిశెట్టి వెంకటయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు చెట్లపల్లి హరిప్రసాద్, సముద్రాల నగేష్, వంగాల రమేష్, పందుగుల సాయి, తెరటు పల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానాలు మహా పుణ్యకార్యాలు...

కోదాడ, సెప్టెంబర్ 3(నినాదం): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లెబోయిన వెంకటేష్, ఆదిలక్ష్మి దంపతుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేష్ బాబు మాట్లాడుతూ... అన్నిదానాల్లోకెళ్ల అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మాకు ఈ అదృష్టం దక్కిందన్నారు. మాకు వెన్నంటే ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న అంజి యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలిశెట్టి కృష్ణయ్య, దొంగరి నాగేశ్వరరావు, గోళ్ళ సైదులు, జడా వీరయ్య, పోతర్ల శ్రీను, వాడకప్పుల నవీన్, సిర్ర వెంకయ్య, దండు లింగయ్య, కానసాని గోపి, నల్లమాది నాగరాజు, అల్లిబోయిన కోటయ్య, వంగాల ఉపేందర్, పవన్, శివ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనమైన పూజలందుకుంటున్న బల్కంపేట గణనాథుడు

హైదరాబాద్,(నినాదం): బల్కంపేట గణనాథుడు ఘనమైన పూజలు అందుకున్నారు. బల్కంపేట రాజాబాబా,అతని స్నేహితులు ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద నిత్యం పూజల సందడే నెలకొన్నది. అత్యంత ఆకర్షణీయంగా నాలుగు చేతుల గణనాథుడు అందరిని ఆకట్టుకుంటున్నారు. యువజనులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు ఆనందోత్సవాలతో గణనాథుని ప్రతిరోజు దర్శించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం గణనాథుని విభిన్న రూపాలతో బల్కంపేటలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి.

బిజెపి అధ్యక్షులు రామచందర్‌రావుకి రామబాణం బహుకరించిన మాజీ మేయర్

కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం): కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ను అల్గునూర్ చౌరస్తా వద్ద మాజీ మేయర్ వై.సునీల్ రావు భారీ గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కోతిరాంపూర్ లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి వై.సునీల్ రావు రామబాణం బహుకరించారు. మీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కోరారు. అనంతరం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మాదే అన్నారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపిటీసీ లను ఏకగ్రీవంగా గెలిపిస్తే ఐదు లక్షల రూపాయలు అలాగే జడ్పిటిసి లకు పది లక్షల రూపాయలను అయా గ్రామ, మండల అభివృద్ధికి ఇస్తామన్నారు. అలాగే మోడీ గిప్పుగా 8వ,9వ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు కూడ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎన్.కొమురయ్య, సిహెచ్ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభక్క, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న రోగికి ఉప్పల వెంకటేష్ అన్న ఆర్థిక సహాయం

మహేశ్వరం సెప్టెంబర్ 3(నినాదం న్యూస్): కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ల శివప్రసాద్ విషం (పాయిజన్) తాగి తీవ్ర అనారోగ్యానికి గురై కల్వకుర్తి పట్టణ సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించారు. రోగి చికిత్స నిమిత్తం పదివేల ఆర్థిక సహాయాన్ని అనుచరుడు అజిలాపూర్ రమేష్ గౌడ్ ద్వారా అందజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, కష్టకాలంలో తోడ్పడిన ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో యుగంధర్ రెడ్డికి వినతి

మునుగోడు సెప్టెంబర్ 3 (నినాదం) తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో, రాష్ట్ర మరియు జిల్లా నాయకుల పిలుపుమేరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై బుధవారం మునుగోడు మండల అభివృద్ధి అధికారి యుగంధర్ రెడ్డి కి మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ఆధ్వర్యంలో , మెమోరండం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యలపై మండల సిఐటియు అధ్యక్షులు పెరుమాళ్ళ రాజు గౌరవాధ్యక్షులు ఎర్రగోని లింగయ్య మాట్లాడుతూ, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, అన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులకు దుస్తులు సబ్బులు బూట్లు మొదలైన వస్తువులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తదితర అంశాలపై మండల అభివృద్ధి అధికారి కి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, రెడ్డి మల్ల యాదగిరి, కొండోజు సత్యనారాయణ ,నందిపాటి జలంధర్ ,ఎర్ర అరుణ, కొప్పోలు లింగయ్య, సంపూర్ణ పావని, పెద్దమ్మ, అండాలు, కోసుకొండ నరసింహ, గోవర్ధన్, సింగపంగా సాయిలు, కలల పెల్లి అండాలు, గోపమ్మ, వెంకటమ్మ తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నర్సంపేట, సెప్టెంబర్ 3(నినాదం): ఖానాపురం మండలంలోని అయోధ్య నగర్ గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు ఎర్ర లింగారెడ్డి,శ్రీశైలం,పాక సాంబయ్య, భూక్య వీరన్న,భూక్య బద్రు,గుగులోతు విజయ,గుగులోతు పద్మ, కన్నెబోయిన కోమల, భూక్య భద్రమ్మ,బిక్షపతి తదితరులు బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎట్ల జగన్మోహన్ రెడ్డి, ఖానాపురం మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు జగన్, పార్టీ సీనియర్ నాయకులు కడదూరి రాజు, సల్ల రాజు, మాజీ వార్డు సభ్యులు భూక్య ఈర్య,తేజావత్ రాజు,ఎర్ర వర్ధరాజు,శివరాత్రి యాకయ్య, పిన్నింటి వెంకటేశ్వర్లు, బాదావత్ బోజ్యా నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్థానిక సంస్థల అన్ని ఎన్నికల్లో బీజేపీ విజయం సాదిస్తుంది

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి
జీవో 317కు వ్యతిరేకంగా పోరాడి బండి సంజయ్ కుమార్ జైలుకెళ్లారు
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం): కరీంనగర్ జిల్లా పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శుల సమ్మేళనానికి ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు రావడం, భారతీయ జనతా పార్టీ పెరుగుతోందనడానికి నిదర్శనం. కరీంనగర్ జిల్లా ఇప్పుడు బీజేపీ అడ్డాగా మారింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ లు, వార్డు మెంబర్లు అన్నింటిలోనూ బీజేపీ విజయం సాధిస్తుంది. కరీంనగర్ జిల్లా రాజకీయ చైతన్యం కలిగిన గడ్డ. భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు , మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు , ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లాంటి గొప్పనాయకులను అందించిన గడ్డ ఇది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇక్కడి ప్రజలు గమనిస్తున్నారు, అర్థం చేసుకుంటున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయి. కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ.. దాదాపు రూ. 2 వేల కోట్లతో జరుగుతోంది. రాష్ట్రంలో రైల్వేలు, రోడ్ల నిర్మాణాల అభివృద్ధి కూడా కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమైంది. గ్రామీణ ప్రాంతాలకు 73, 74వ సవరణల ప్రకారం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు అందిస్తోంది. గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ.12 లక్షల కోట్లు నిధులు ఇచ్చింది. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కేంద్రం ఏం ఇస్తోందంటూ తప్పుడు ప్రచారం చేస్తూ, తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని, ఆ పార్టీకి చెందిన కుటుంబ సభ్యులే, ఎమ్మెల్సీలే బయటపెడుతున్నారు. అవినీతి సొమ్మును పంచుకోవడంలో విభేదాలు తలెత్తడంతో ఈ విషయాలు శాతవాహన యూనివర్సిటీలో ఎల్ఎల్బీ క్లాసులు మూసేస్తే, స్థానిక ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, లా మినిస్టర్‌తో మాట్లాడి, తిరిగి లా క్లాసులు ప్రారంభం అయ్యేలా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి. కోట్లాది రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. జాబ్ క్యాలెండర్ ప్రకటించినా, ఎక్కడా నోటిఫికేషన్లు లేవు. ఉద్యోగాలివ్వడం లేదు. గతంలో బీఆర్ఎస్ మోసం చేసింది, ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తోంది. యువ, రైతు, బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లు చేశామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ అమలు చేయడం లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా తయారైంది. ప్రజల్లో మొహం చూపెట్టలేక.. పార్టీ నాయకులు కాకుండా, రాష్ట్ర ఇంచార్జులతో పాదయాత్ర చేయాల్సిన స్థితి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చారు. కానీ తెలంగాణలో పరిపాలనన, గతంలో ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చారు. కానీ రెండు పార్టీలతోనూ మేలు జరగలేదు. ఇప్పుడు ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో 317కు వ్యతిరేకంగా పోరాడి బండి సంజయ్ కుమార్ జైలుకెళ్లారు. టీచర్లకు న్యాయం చేశారు. అందుకే ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించారు. అన్నారు.

పన్నులను వసూలు చేయడమే కాదు పనులు కూడా చేయాలి

అని సిపిఎం పార్టీ నాయకులు బాణాల రాజన్న

దోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్): మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రామవిలాస్ బజార్ రోడ్డు నిర్మాణం చేయడంలో గత మూడు సంవత్సరాల నుండి ఇంత వరకు పూర్తి చేయలేదు.. అందువలన రోడ్డుగుంతల మాయంగా తయారయింది. రామవిలాస్ బజారు వ్యాపార కేంద్రంగా అంతేకాకుండా ప్రభుత్వ మోడల్ స్కూల్,దామోదర్ రెడ్డి కాలేజీ,ప్రవేట్ స్కూల్ వేలాది మంది పిల్లలు,ప్రజలు ప్రయాణిస్తున్నారని తెలిసిన రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్, మున్సిపాలిటీ ఆఫీసర్లు స్పందించి వేగవంతం చేయాలని అలాగే మున్సిపాలిటీ లోని పూల బజార్, సేవా నగర్ అంతర్గత రోడ్లు దారుణంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ గాని సర్వే చేయించి రోడ్ల నిర్మాణం చేపట్టకపోతే మున్సిపాలిటీ ప్రజలను సమీకరించి మున్సిపాలిటీ ఆఫీసులో ముందు దశలవారి పోరాటం చేస్తామని సిపిఎం నాయకులు బాణాలు రాజన్న హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తాటికొండ అనంత చారి,దొంతు సోమన్న,బాణాల ఎల్లయ్య, మాలి బాలాజీ,మాలి ప్రతాప్ సింగ్,మునావర్ నాగేశ్వరావు, మాలి రాంసింగ్,దవులత్రం,మోత్కూరి రమేష్,రాజు,ఎస్.కె మీరా సాబ్,యాకూబ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు..

మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ

చింతపల్లి, సెప్టెంబర్ 3(నినాదం) మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహ మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన కొమిరిశెట్టి వెంకటయ్య చంద్రకళ దంపతులు, తెరేటిపల్లి వెంకటేశ్వర్లు, రమాదేవి దంపతులు, జెల్ల నరసింహ పద్మ దంపతులు, మట్ట అంజన్ గౌడ్ జానకి దంపతులు, సంయుక్తంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించిన వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, సరస్వతీ శత్రుగ్నరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు చెట్లపల్లి హరిప్రసాద్, సముద్రాల నగేష్, వంగాల రమేష్, పందుగుల చంద్రకాంత్, సాయి, నామని శ్రీనివాస్, బస్సు సురేష్, వినోద్, గుండ్లపల్లి వెంకటయ్య, సరాబు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూలు అభివృద్ధి పనులు త్వరగా చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

భీమదేవరపల్లి,(నినాదం న్యూస్): మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలోని మురుగు కాలువల ద్వారా వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వ కారణంగా సమస్యలు తలెత్త కుండా ఉండేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో ఇటీవల మంజూరై ఉన్న ఇంకుడు గుంతలను నిర్మించనున్న స్థలాన్ని, మోడల్ స్కూల్లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను, పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలో నుండి వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించగా వారి ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పనులను మంజూరు చేయగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇబ్బందికరంగా ఉన్న ముళ్ళ కంపలను తొలగించాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా ఇంకుడు గుం తల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవి ధంగా మోడల్ స్కూలులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాల న్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి సామగ్రి వివరాలు, బిల్లులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్షయపాత్ర నుండి వస్తున్న భోజనం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వస్తున్న చిన్నారుల సంఖ్యతో పాటు భోజనం ఎలా ఉంటుందని, సమయానికి వస్తుందా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, డీఈ శిరీష, స్థానిక తహసీల్దార్ రాజేష్,ఎంప